

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీద్దాం..ప్రముఖ వైద్యులు డా.వై.రవీంద్రనాథ్...వివరాలు లోపలి పేజీలో

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

సోమవారం, 21 నవంబర్ 2022 పేజీలు : 08

### కుల మతాలకు వ్యతిరేకంగా

**వెల్లివిరిసిన చైతన్యం, జనభోజనాలకు తరలివచ్చిన ప్రజలు**

## ధర్నాచౌక్‌లో జన భోజనాలు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ బ్యూరో**

నగరము ఆదివారం ధర్నా చౌక్ ప్రాంతంలో స్పర్శ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో జన భోజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘ నాయకులు పాల్గొని మాట్లాడారు. కులాలు, మతాలు మనుషులకు అన్నం పెట్టమని, కుల భోజనాలు వద్దు, వనభోజనలు ముద్దు అని, ఒకప్పుడు మన పూర్వీకులు సంయుక్తంగా కలిసి చెట్ల కింద ఒకరి ఇంట్లో ఉండిన వంటలను మనకూరు పంచుకుంటూ సంయుక్త భోజనలు చేసేవారు అన్నారు. ఇప్పుడు అవి కుల భోజనలుగా మారయని ముందు ముందు పార్టీల భోజనంగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 3,000 మంది నగర ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్పర్శ భాస్కర్ తదితరులు నిర్వహించగా, బానోత్‌కిషన్ నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రెంటాల భరత్, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వై.విక్రమ్, యర్రా శ్రీకాంత్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, అంబేద్కర్ సంక్షేమసంఘం నాయకులు లింగాల రవికుమార్, రిపబ్లిక్ పార్టీఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లా కన్వీనర్ నకిరికంటి సంజీవరావు, సీనియర్ జర్నలిస్టు ఏనుగు వెంకటేశ్వరరావు, ప్రజాపంథా జిల్లా నాయకులు ఆవుల అశోక్, మట్టె గురుమూర్తి, నాగేంద్ర నాయక్, యశ్‌పాల్, మల్లేశ్‌యాదవ్, శోభన్‌రనాయక్, మేలక సుగుణారావు, సందీప్, వినయ్, కొమ్మ రమేష్, ఇక్బాల్, జాకీర్, రఫి, హరీశ్, ప్రదీప్, లక్ష్మయ్య, వేణు, నిర్మల, అజయ్, బాలాజీ సింగ్, తదితరులు పాల్గొన్నారు.





## మీ రూపం అపురూపం..

**ఎన్టీఆర్ విగ్రహాన్ని సందర్శించి కీర్తించిన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర**



**వనం నాగయ్య, కెరటం న్యూస్ బ్యూరో**

'మీ రూపం అపురూపం..ముగ్ధ మనోహరం..మీ కీర్తి అజరామరం, మీరు తెలుగు ప్రజల పట్ల చూపిన మమకారం భూమ్యాకాశాలున్నంత వరకూ గుర్తుండి పోతుంది. రాజకీయాల్లో మీరు ప్రజానాయకులుగా కోట్లాడి మంది తెలుగు ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. మీరు మానుండి దూరమైనా తెలుగు ప్రజల హృదయాల్లోనే కాదు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమునిగా ప్రపంచమంతా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు..' అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకల్లో భాగంగా ఖమ్మం ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేసిన కృష్ణావతారంలోని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆదివారం సత్తుపల్లి శాసనసభ్యులు సందర్శించారు. సమాజమే దేవాలయం, ప్రజలే తన దేవుళ్లని భావించి, కులమతాలకు అతీతంగా అన్నివర్గాల ఆరాధ్యదైవంగా వెలుగొందిన ఎన్టీఆర్ కృష్ణావతారం లోని ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు ఆకర్షణగా నిలిచిందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌తో తనకున్న అనుబంధాన్ని గత కాలపు జ్ఞాపకాను నెమరు వేసుకున్నారు. విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. తను ఎంతగానో ఇష్టపడే ఎన్టీఆర్ విగ్రహాన్ని చూడగానే ఎమ్మెల్యే వినమ్రంగా నమస్కరించారు. సరిగ్గా సజీవంతో ఉన్నట్టుగా మనసుకు ఆకట్టుకునేలా తీర్చిదిద్దిన నటసార్వభౌముని రూపాన్ని తనివితీరా చూసి తరించారు. ఎన్టీఆర్‌తో తనకు ఉన్న జ్ఞాపకాలను ఎమ్మెల్యే సండ్ర గుర్తుచేసుకుని నివాళులు అర్పించారు.

## వేతన సవరణ చేయాలి

**ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో మహాసభలో వక్తలు**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రతకు ప్రతిబంధకంగా ఉన్న ఆర్టీసీ కాండాక్ట్ రెగ్యులేషన్స్ ను సమూలంగా మార్చాలని,ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ,సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం,యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వీడాలని భారత కార్మిక సంఘాల కేంద్రం (సిఐటీయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం లోని మంచికంటి సమావేశ మందిరంలో సిరిపురపు సీతారామయ్య అధ్యక్షతన ఏర్పాటైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో 15వ మహాసభలో కళ్యాణం వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాసభల ప్రారంభ సూచికంగా యూనియన్ పతాకాన్ని సీనియర్ సభ్యులు బంగారు గురుబ్రహ్మాచారి ఆవిష్కరించారు. మహాసభలో పగిళ్లపల్లి నరసింహారావు అమరవీరులకు సంతాప తీర్మానం ప్రవేశ పెట్టగా మహాసభ నివాళులర్పించింది. కళ్యాణం వెంకటేశ్వరరావు మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తూ, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరం చేస్తూ,కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు బానిసలుగా తయారు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చైతన్య వంతమైన ఆర్టీసీ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలపాలు లేవనే సాకుతో యాజమాన్యం కార్మికులపై పనిభారాలు పెంచుతూ శ్రమకు తగ్గ ప్రతిఫలం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీనే కార్మికుల పరిస్థితి ఇలా ఉంటే ప్రైవేట్ రంగంలో, అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల పరిస్థితి ఏమిటో ఆలోచించాలని తెలిపారు.అందుకనే ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పట్ల పోరాటం చేస్తూనే రాష్ట్రంలోని మిగతా రంగాల కార్మికుల పోరాటాలకు అండగా నిలవాలని పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికుల పోరాటాలకు సిఐటియూ ఎప్పుడు అండగా ఉంటుందని,ఆర్టీసీ ఖమ్మం డిపోలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని,సభ్యత్వాన్ని పెంచాలని సూచించారు. పోరాటాలతోటే కార్మిక హక్కులు రక్షించబడతాయని పేర్కొన్నారు. మహాసభలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ప్రసంగిస్తూ,ఉత్సాహపూరిత వాతావరణంలో ఖమ్మం డిపో మహాసభ జరగటం సంతోషకరంగా ఉందన్నారు. ఆర్టీసీ ఖమ్మం రీజియన్లో కార్మిక సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేసిన చరిత్ర ఫెడరేషన్ కు ఉన్నదని, కార్మికుల సంక్షేమం కోసం పని చేసామని కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ యాజమాన్యం దగ్గర ప్రస్తావించి పరిష్కారం చేశామన్నారు. ప్రధానంగా ఖమ్మం రీజయన్లో మహిళల కోసం ప్రత్యేక డ్యూటీ చార్ట్ లు, మహిళల కోసం ప్రత్యేక రెస్ట్ రూములు ఏర్పాటు చేయించిన చరిత్ర ఖమ్మం రీజియన్ లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ కు ఉందని తెలిపారు.స్థానిక గుర్తింపు సంఘంగా అనేక విజయాలు సాధించామని తెలిపారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలందరూ యూనియన్ అభివృద్ధి కోసం, కార్మిక సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు.ఆర్టీసీలో సుదీర్ఘకాలం విధుల నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన కంట్రోలర్ చుట్టకుదుళ్ల రఘు మహాసభ జయప్రదం కోరుతూ మహాసభలో పదివేల రూపాయల విరాళం అందజేయగా ప్రతినిధులు కరతాళ ధ్వనుల తో అభినందలు తెలిపారు. యూనియన్ మహాసభ జయప్రదం కోసం విశేషమైన తోడ్పాటు అందించిన సీనియర్ ఉపాధ్యక్షులు,విశ్రాంత డ్రైవర్ బుగ్గవీటి లింగమూర్తి ని మహాసభలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు వర్ధన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ అధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, రీజనన్ ఉపాధ్యక్షులు తోకల బాబు, ప్రచార కార్యదర్శి పిట్టల సుధాకర్, కోశాధికారి ఎస్.కె.పర్వీన్, సహాయ కార్యదర్శి అయినాల రాంబాబు, డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి, గుర్రం రామారావు, గుగ్గిళ్ళ రోశయ్య, డి.సరిత, పగిళ్లపల్లి నరసింహారావు, ఎస్.కె. నసీరుద్దీన్, రామకృష్ణ, సుజాత, ఝాన్సీ, సీతమ్మ, సునీత, శాంతకుమారి పాల్గొన్నారు.

## చిత్రలేఖనంతో చిన్నారుల్లో

# సృజనాత్మకతను వెలికితీయాలి

### చిత్రలేఖనం పోటీల సందర్భంగా ప్రముఖ వైద్యులు డా.యలమంచిలి రవీంద్రనాథ్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్థానిక గుట్టల బజార్ లోని శ్రీ రామకృష్ణ విద్యాలయం లో ఘనంగా చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, మరియు సీనియర్ ఆర్టిస్ట్ హ్యారీల చేతుల మీదుగా జరిగినది. ఒక్క రోజు ముందుగానే తెలియచేసిన థీమ్స్ ప్రకారముగా పిల్లలు మూడు కేటగిరీలలో పాల్గొన్నారు. పిల్లల మానసిక ఉల్లాసాన్ని పెంచే ఇటువంటి పోటీలు జరపడం ఎంతో అవసరమని డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించటానికి ఎప్పుడు ముందు ఉంటాను అని అన్నారు. ప్రముఖ ఆర్టిస్ట్ హ్యారీ మాట్లాడుతూ పిల్లల్లో ఏంతో టాలెంట్ ఉంటుంది అది ఇటువంటి పోటీలలో పాల్గొనటం వాళ్ళ బయటకు వస్తాయి అని, తను ఆరవ తరగతి చదివే రోజుల్లో ఇదే శ్రీ రామకృష్ణ విద్యాలయంలో జరిగిన చిత్ర లేఖనంలో తీసుకున్న బహుమతి తాను ఈ రోజు ఇంత గొప్ప ఆర్టిస్ట్ అవడానికి ఏంతో ప్రోత్సాహన్ని ఇచ్చింది అన్నారు. ఈ పోటీలో 300 పైగా పిల్లలు పాల్గొని చాలా బాగా ప్రతిబను కనపరిచారు. విజేతలను నిర్ణయించటం న్యాయ నిర్ణేతలకు పెద్ద పనే అని పాఠశాల ప్రధానాచార్య సంతోష గౌతం అన్నారు. పిల్లలు వేసిన చిత్రాలతో ఒక ప్రదర్శన ఏర్పాటు చేసి బహుమతి ప్రధానం చేస్తామని అన్నారు. పిల్లలను పోటీలకు తీసుకు వచ్చిన తల్లిదండ్రులకు స్థానిక నెహ్రూ నగర్ లోని శ్రీ రక్ష హాస్పిటల్స్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు వారు ఉచిత వైద్యా శిభిరాం ఏర్పాటు చేసి ఉచిత హెల్త్ కార్డ్స్ ను అందచేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు సురేఖ, విభాగ్ కార్యదర్శి సుబ్బారావు, పాఠశాల ప్రధానాచార్య, భోదన మారియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.








## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను

# జయప్రదం చెయ్యండి

**వైరా, కెరటం న్యూస్**

ఈనెల 27 28 29 తేదీల్లో భువనగిరి జిల్లా యాదాద్రి లో జరిగే ఏఐటీయూసీ మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ పిలుపునిచ్చారు. సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం కార్మిక లోకం అనేక ఇబ్బందులను ఎదుర్కొం టుందన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చే ప్రయత్నంలో మోడీ ఉన్నారని, దీనిని మొత్తం తో వ్యతిరేకించాల్సిన అవసరం కార్మిక లోకం పైన ఉందని వారు తెలియచెప్పారు. భారతదేశంలోని సంఘటిత అసంఘటిత అనే తేడా లేకుండా కార్మికుల శ్రమ దోపిడికి గురవుతుందన్నారు. కార్మిక హక్కులను హరించే విధంగా 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి పని గంటల విధానంలో కూడా మార్పు తీసుకువచ్చి కార్మికులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా చట్టాలు తీసుకువచ్చిన మోడీని ఈ దేశ ప్రజలు క్షమించరన్నారు. విభజన హామీలను నరేంద్ర మోడీ పెడచెవిన పెట్టారని ఆయన అన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడితే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని దేశవ్యాప్త కార్మిక ఉద్యమానికి శ్రీకారం చుట్టవలసిన అవసరం ఉందన్నారు ఏఐటీయూసీ సీనియర్ నాయకులు సిపిఐ మండల కార్యదర్శి యమల గోపాలరావు మాట్లాడుతూ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ రెండు ఫ్యాక్టరీలను సాధించడానికి ఏఐటియుసి ఆధ్వర్యంలో భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని వారు తెలియచెప్పారు. సమావేశానంతరం రాష్ట్ర మూడవ మహాసభల గోడపత్రికలను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్ మండల సహాయ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కొంపెల మధు రాయపూడి శీను దుబ్బల కృష్ణయ్య కొండా రామకృష్ణ గజ్జల శీను పిడియాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లికి

# జీఎస్ఆర్ ట్రస్ట్ చేయూత

### జేఈఈ ర్యాంకర్ భూక్యా అపర్ణ ఉన్నత విద్యకు రూ.1.64లక్షల ఆర్థిక సాయం



- ◆తొలి ఏడాది చదువుకు రూ.41వేలు పంపిణీ చేసిన జీఎస్ఆర్ ట్రస్ట్ అధినేత, తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డా.గడల శ్రీనివాసరావు
- ◆నాలుగేండ్ల విద్యకు ప్రతీ ఏడాది రూ.41వేల చొప్పున అందజేస్తామని వెల్లడి
- ◆డా.గడల శ్రీనివాసరావుకు సర్వత్రా ప్రశంసలు

**ఖమ్మంబ్యూరో, కెరటం న్యూస్**

పేదింటి విద్యాకుసుమం, జేఈఈ జాతీయ స్థాయి ర్యాంకర్, చదవుల తల్లి భూక్య అపర్ణ ఉన్నత విద్యకు జీఎస్ఆర్ ట్రస్ట్ చేయూతనిచ్చేందుకు ముందుకొచ్చింది. పేదింట పుట్టినా చదువుల్లో రాణిస్తున్న ఆమె ప్రతిభ మసకబార కూడదన్న ఆశయంతో తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డా.గడల శ్రీనివాసరావు అపర్ణ ఉన్నత విద్యకోసం రూ.1.64 లక్షల ఆర్థిక సాయం చేసేందుకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే తొలి ఏడాది కాలేజీ ఫీజుకింద రూ.41వేలు ఆదివారం కొణిజర్ల మండలం తనికెళ్ల లో అపర్ణకు గ్రామపెద్దల సమక్షంలో అందజేశారు. దీంతో జీఎస్ఆర్ ట్రస్ట్ అధినేత డా.గడల శ్రీనివాసరావు ఔదార్యానికి జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామానికి చెందిన భూక్య అపర్ణ జేఈఈ 2022 మెయిన్స్‌లో 97.21 పర్సంటైల్‌తో (కమ్యూనిటీ విభాగంలో) ఏకంగా ఆలిండియా 157ర్యాంకు సాధించి వరంగల్ నీట్ (ఇంజనీరింగ్)లో సీటుసాధించి సత్తాచాటిన విషయం తెలిసిందే. భద్రాద్రి జిల్లా ములకలపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో చదివిన అపర్ణ జేఈఈ మెయిన్స్‌లో ఆలిండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించింది. కాగా ఇంటర్ పరీక్ష రాస్తున్న సమయంలో అపర్ణ తండ్రి వికలాంగుడైన భూక్యా శ్రీను అనారోగ్యంతో మృతిచెందాడు. ఆ దు:ఖాన్ని దిగమింగుతూనే ఇంటర్ పరీక్షలకు హాజరై ఏకంగా 901మార్కులు సాధించింది. అనంతరం ఎలాంటి శిక్షణ లేకుండానే జేఈఈ పరీక్షలకు సిద్ధమైంది. తల్లి లక్ష్మి కూలి పనులకు వెళ్తూ దినసరి కూలీగా కుటుంబాన్ని పోషించు కుంటున్నారు. ఈ క్రమంలో కార్పొరేట్‌కు దీటుగా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన అపర్ణ ఉన్నత విద్యకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన విషయాన్ని అదే గ్రామానికి చెందిన జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ద్వారా వివరాలు తెలుసుకున్న జీఎస్ఆర్ ట్రస్ట్ అధినేత, తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డా. గడల శ్రీనివాసరావు భూక్య అపర్ణ ఉన్నత విద్యకు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చారు. నాలుగేండ్ల పాటు కొనసాగే కోర్సుకు ప్రతీ ఏటా రూ.41వేల చొప్పున నాలుగేండ్లకు కలిపి మొత్తం రూ.1.64లక్షల ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించారు. తొలి ఏడాది కాలేజీ ఫీజుకింద రూ.41వేలు ఆదివారం అపర్ణకు స్వయంగా అందజేశారు.



**పల్లె దవాఖాన మంజూరు చేసిన డా.గడల'**

తనికెళ్ల గ్రామం వచ్చిన తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డా. గడల శ్రీనివాసరావు ఈ సందర్భంగా తనికెళ్ల గ్రామానికి పల్లె దవాఖాన మంజూరు చేశారు. తనికెళ్ల గ్రామానికి చెందిన జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, గ్రామస్తుల అభ్యర్థన మేరకు గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుపేద వర్గాల వారు ఎక్కువగా ఉన్నారనీ, కూలి పనులు చేసుకుంటూ జీవించే వారికి ఖమ్మంలో ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లే ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని డా.శ్రీనివాసరావుకు తెలియ జేయడంతో ఈ మేరకు వెంటనే పల్లె దవాఖాన మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఒక ఎంబీబీఎస్ డాక్టర్‌తో పాటు సిబ్బందిని నియమించి నిత్యం ఇక్కడ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. దీంతో డా.గడల శ్రీనివాస రావును గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తారు. పుట్టిన గడ్డకు సేవ చేసి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.

## మానవత్వం చాటుకున్న

# శెట్టి మనోహర్ ఫౌండేషన్

### కిడ్నీ బాధితురాలి వైద్యం కోసం రూ.లక్ష ఆర్థిక సాయం, మనోహర్ ఫౌండేషన్‌కు పలువురి ప్రశంసలు

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

చింతకాని మండల పరిధిలోని రామకృష్ణా పురం గ్రామానికి చెందిన కుండెన శైలజ %ఎ/శీ% హనుమంతరావు గారు రెండు కిడ్నీలు దెబ్బతినడం తో డయాలసిస్ చేయించుకుంటున్నారు ఆపరేషన్ నిమిత్తం శెట్టి మనోహర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుమారులు శెట్టి శ్రీకాంత్, సతీష్ లు 1,00,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి ఆపరేషన్ విజయవంతం అయ్యి వారు నిండు నూరేళ్ళు అయుర్ ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు,ఉప సర్పంచ్ కలకుంట్ల నిర్మల గ్రామ శాఖ అద్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్, నాయకులు దేవరపల్లి గాంధీ రెడ్డి, శెట్టి మోహన్ రావు, కన్నెబోయిన సీత రామయ్య, కొలపాటీ పెద్ద సైదులు, చిన్న సైదులు, శెట్టి సురేష్, కురుగుంట్ల నర్శి రెడ్డి, పోతురాజు సత్యం, వేల్పుల రాంబాబు, కొలిపాక వీరబాబు,మలేం కోటి,మక్తాల సతీష్, కోలపాటి రామారావు,కుందెనా సాయి, గండారపువెంకట నారాయణ తదతరులు పాల్గొన్నారు.



**శెట్టి మనోహర్ ఫౌండేషన్ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించిన వారసులు**

**చింతకాని** : చింతకాని మండల పరిధిలోని రామకృష్ణా పురం గ్రామానికి చెందిన శెట్టి శ్రీకాంత్, శెట్టి సతీష్ లు తన తండిరి గారైన శెట్టి మనోహర్ పేరున ఏర్పాటు చేసిన శెట్టి మనోహర్ ఫౌండేషన్ ద్వార అదే గ్రామానికి చెందిన కుండెన శైలజ అనే మహిళ కిడ్నీ సంబంధిత సమస్య తో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. బాధితురాలి కుటుంబం పేద కుటుంబం కావటం తో స్థానిక తెరాస నాయకులూ కురుగుంట్ల రవీంద్ర రెడ్డి, శెట్టి మోహనరావు ను ఆశ్రయించారు. దీంతో వారు వెంటనే స్పందించి తమ పార్టీ ద్వార ఆపరేషన్ కు అయ్యే ఖర్చు కొంత మేరకు ఆర్థిక సహాయం అందిస్తాం అనిచెప్పి వారి దాతృత్వాన్ని ప్రకటించారు. ఈ క్రమం లో తక్షణ సహాయం కింద ఇప్పటికే వారి తండ్రి గారి కోరిక మేరకు పలువురికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్న శెట్టి మనోహర్ ఫౌండేషన్ ఫౌండర్స్ శెట్టి శ్రీకాంత్, శెట్టి సతీష్ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ మేరకు వారి సోదరులు ఐన శెట్టి మోహన రావు, సురేష్ మరియు గ్రామ పెద్దల ద్వార కుండెన శైలజకు ఆపరేషన్ నిమిత్తం 1,00,000 రూపాయలు అంద చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు,ఉప సర్పంచ్ కలకుంట్ల నిర్మల గ్రామ శాఖ అద్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్, నాయకులు దేవరపల్లి గాంధీ రెడ్డి, శెట్టి మోహన్ రావు, కన్నెబోయిన సీత రామయ్య, కొలపాటీ పెద్ద సైదులు, చిన్న సైదులు, శెట్టి సురేష్, కురుగుంట్ల నర్శి రెడ్డి, పోతురాజు సత్యం, వేల్పుల రాంబాబు, కొలిపాక వీరబాబు,మలేం కోటి,మక్తాల సతీష్, కోలపాటి రామారావు,కుందెనా సాయి, గండారపువెంకట నారాయణ తదతరులు పాల్గొన్నారు.

## సామరస్యంగా

# సమస్యలు పరిష్కరించుకోవాలి

### ఖమ్మం వర్తక సంఘం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపీ నామ





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

నేటి డిజిటల్ వ్యాపార రంగంలో కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అంతా అవగాహనతో వ్యాపారాలు చేసుకోవాల్సిన అవసరం ఉందని టీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు .శనివారం రాత్రి జరిగిన ఖమ్మం చాంబర్ కామర్స్ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నామ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి నామఅభినందనలు తెలిపారు. ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ కు గొప్ప చరిత్ర ఉందన్నారు. వ్యాపార రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యాపారాలు వృద్ధి చెందాలన్నారు. సమస్యలేమైన ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యాపార అనుకూల ప్రభుత్వం అన్నారు. వ్యాపార వర్గాలకు కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తుం దన్నారు. తాను పార్ల మెంట్ కామర్స్ కమిటీలో మెంబర్‌గా ఉన్నానని, సమస్యలు చర్చించుకుని తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిస్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జీఎస్టీ వాటి విషయంలో చర్చ అవసరమన్నారు. మీకు మీరే కూర్చొని సమస్యలు పరిష్కరించుకుంటే ఏ సమస్యా ఉండదని, ఈ రోజు అన్నదమ్ముల మద్యే ఎన్నో సమస్యలుంటున్నాయి... అంతా కూర్చొని చేర్చించుకుంటే అన్ని సమస్యలు తీరుతాయని నామ అన్నారు. ఇంకా ఈ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, ఎమ్మెల్సీ తాత మధు,ప్రజా ప్రతినిధులు, వ్యాపార ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామను వ్యాపారులు సన్మానించారు.

గ్రంథాలయాలు

# విజ్ఞాన భాండాగారాలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

గ్రంధాలయాలు ప్రతిఒక్కరికీ విజ్ఞానాన్ని పంచే విజ్ఞాన భాండాగారాలు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ నెల 14వ తేదీ నుండి 20వరకు జరుగుతున్న 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముగింపు రోజు గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి సాంకేతిక యుగంలో గ్రంథాలయాలు మరుగున పడిపోకుండా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అనేక నూతన గ్రంథాలయాలు ఎర్పాటు చేయడం మరియు ఆధునికీకరణ చేయడం జరిగిందన్నారు. శిధిలావస్థ దశలో ఉన్న జిల్లా గ్రంథాలయ భవనం ను ఆధునీకరించి వేల మంది విద్యార్థులకు విజ్ఞాన్ని అందించేందుకు తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఒకనాటి పరిస్థితులను గుర్తు చేశారు. గ్రంథాలయం పై ఆధార పడ్డ ప్రతి విద్యార్థికి మంచి విజ్ఞానాన్ని అందించాలనే ఆకాంక్షతో వారికి సకల సౌకర్యాలు కల్పించామని, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే అభ్యర్థులకు, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచామని అన్నారు. దూర ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు, అభ్యర్థులకు ఇక్కడే రూ.5కే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా భోజన సౌకర్యం కల్పించామని వివరించారు. మన సమాజం విజ్ఞానదాయక సమాజంగా ఎదగాలంటే గ్రంథాలయాలు అవసరమని, మన గ్రంథాలయాలను మనం కాపాడుకోవడం మన బాధ్యత, అవసరం అన్నారు. పౌరులందరూ రోజూ కనీసం ఒకగంటసేపు గ్రంథాలయంలో పాఠనాన్ని సాగించాల్సిందిగా కోరుతున్నానని అన్నారు. మేయర్ పునుకొల్లు నీరజ, గ్రంథాలయ సెక్రటరీ, సిబ్బంది ఉన్నారు.

మానవత్వం చూపిన

# పెవీలియన్ గ్రౌండ్ వాకర్స్

## తలసేమియా చిన్నారులకు మెగా రక్తదాన శిబిరం, పలువురి అభినందనలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రక్తహీనతతో బాధపడుతున్న తలసేమియా వ్యాధి చిన్నారులకు రక్తదానం చేసి వారి జీవితకాలాన్ని పొడగించేందుకు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు మానవసేవయే మాధవసేవ అనే సూక్తిని ఆదర్శంగా తీసుకొని ఆదివారం పెవిలియన్ గ్రౌండ్లో సంకల్ప స్వచ్ఛంద సంస్థ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ అధ్యక్షులు, 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన 40 మంది వాకర్స్ ని అభినందించారు. ఈ సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ రవి మాట్లాడుతూ.. తలసేమియా వ్యాధికి మందులేదు నివారణ ఒక్కటే మార్గం అన్నారు. ఈ వ్యాధి భారీ ఖర్చుతో కూడుకున్నదన్నారు. వ్యాధి ఉన్న చిన్నారులకు 15 నుండి 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించి ఐరన్ చలేసన్ థెరపీ చేయించుకుంటూ ఉండాలన్నారు. దీనికిగాను నెలకు 6 నుండి 10 వేలు ఖర్చు అవుతుందన్నారు. పేదవారు అంత ఖర్చు భరించే పరిస్థితిలో లేరన్నారు. మీ లాంటి దాతలవల్లనే ఎంతోమంది చిన్నారుల జీవితకాలం పెరుగుతుందన్నారు. ఒక్కసారి రక్తం ఎక్కించిన చిన్నారికి 20 రోజుల జీవితకాలం పెరుగుతుందన్నారు. బోన్ మేరో మార్పిడి వల్లనే తలసేమియా వ్యాధికి పరిష్కారమన్నారు. దీనికిగాను 30 నుండి 40 లక్షల ఖర్చు అవుతుందన్నారు. అయినా ప్రాణానికి గ్యారెంటీ లేదన్నారు. వాకర్స్ కమిటీ సభ్యులు 40 మంది రక్తదానం చేసి 40 మంది చిన్నారుల జీవితకాలాన్ని మరో 20 రోజులకు పెంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండమీది వెంకట్, రాకం శ్యాంబాబు, బుర్రి ఇందిరా, మంగా, నరసింహారావు, దుర్గేష్, ముత్తయ్య, దామోదర్ రెడ్డి, సైదులు, జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా వన సమారాధనోత్సవం

**నేలకొండపల్లి (కెరటం న్యూస్)**

కార్తీక మాసం సందర్భంగా మున్నూరు కాపు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా వన సమారాధన ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కులాలకు చెందిన కుటుంబ సభ్యులంతా స్థానిక మామిడి తోటలలోకి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. తోటలోనే వంటలు వండుకొని సహపంక్తి భోజనాలు చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులంతా డాన్సులు వేస్తూ, ఆడుతూ పాడుతూ సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పిల్లలు వేసిన డాన్సులు, పాడిన పాటలు అక్కడి వారిని అలరించాయి. వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు మాట్లాడుతూ తమ కుల బాంధవులు అంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. తమ కులానికి చెందిన విద్యార్థులు, యువత చదువులో రాణించడంతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక అభివృద్ధిని సాధిస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు గౌరవ సలహాదారులు కనపర్తి నాగేందర్, ఆకుల వెంకయ్య, కనపర్తి నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు, భాజా నాగేశ్వరరావు, కందికొండ సత్యం, తోట శ్రీను, సంఘం పట్టణ కమిటీ అధ్యక్షులు సాగి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు గుండా బ్రహ్మం, కందికొండ శ్రీను, ప్రధాన కార్యదర్శి తోట నరసింహారావు, కార్యదర్శి శేఖర్, చిట్టెంశెట్టి వెంకటేశ్వర్లు, గడిపల్లి హనుమంతరావు, మర్రిశివ, భాజా కోటేశ్వరరావు, గుడిమెట్ల సాయి, బ్రహ్మారపు నాగరాజు, బొబ్బూరి ఉమన్, నున్న నరసింహారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాయపూడి శ్రీనివాసరావు, కొత్త రమేష్, అప్పన్న ధనుంజయ్ వంగవీటి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.కోటి ప్రమాద

# బీమా అందజేత

## స్టార్ హెల్త్ కస్టమర్ కుటుంబానికి ఆర్థిక ధీమా



**వనం నాగయ్య (కెరటం న్యూస్)**

"స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్న ఓ కుటుంబానికి ఆర్థిక ధీమా లభించింది. ప్రమాదం రూపంలో విధి ఆ కుటుంబానికి పెద్ద దిక్కును దూరం చేసినప్పటికీ "స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ ఆ కుటుంబ సభ్యులను ఆర్థికంగా చితికిపోకుండా ఆదుకుంది. కారేపల్లికి చెందిన ఎం. వెంకట అప్పారావు "స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ లో కాంప్రెహెన్సివ్ పాలసీదారుడిగా కొనసాగుతున్నాడు. కాగా జనవరి నెల 10వ తేదీన మోటార్ సైకిల్ పై వెళుతూ రోడ్డు ప్రామాదానికి గురైన అతను తీవ్ర గాయాలపాలయ్యాడు. అయితే హైదరాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతూ అదే నెల 15వ తేదీన మృతి చెందాడు. కాగా "స్టార్ హెల్త్" లో తాను కొనుగోలు చేసిన రూ. కోటి కాంప్రెహెన్సివ్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీకి ప్రమాద బీమా కూడా ఉండటంతో అతని కుటుంబానికి ప్రమాద బీమా కింద రూ.కోటిని "స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ కంపెనీ మంజూరు చేసింది. ఈ మేరకు ఆదివారం స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున వెంకట అప్పారావు సతీమణి అరుణకు రూ.కోటి డీడీని టెరిటరీ మేనేజర్ చందా సాంబశివరావు, సేల్స్ మేనేజర్ తల్లాడ కైలాష్ పతి, సీనియర్ సేల్స్ మేనేజర్ శ్రీరామనేని రామారావు, ఏజెంట్ యర్రా సాయి ప్రవీణ్ అందజేశారు. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తన కుటుంబానికి స్టార్ హెల్త్ భారీ మొత్తాన్ని అందించి ఆదుకున్నందుకు వెంకట అప్పారావు సతీమణి అరుణ "స్టార్ హెల్త్" సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీఆర్ఎస్ నాయకుడు తోటకూరి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్రీజీ ధ్యాన మహా యాగం

# చైతన్య రథయాత్ర



**వనం నాగయ్య (కెరటం న్యూస్)**

బ్రహ్మర్షి పితామహ పత్రీజీ మార్గదర్శకత్వంలో స్వర్ణమాల పత్రి దివ్య ఆశీస్సులతో జీవ కారుణ్య పిరమిడ్ ధ్యాన కేంద్రం సీనియర్ పిరమిడ్ మాస్టర్ ల ఆధ్వర్యంలో పత్రీజీ ధ్యాన మహా యాగం చైతన్య రథయాత్ర పెవిలియన్ గ్రౌండ్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా ఇల్లందు బయలుదేరింది . ఆనాపానసతి ధ్యాన సాధన శాకాహారం పిరమిడ్ శక్తి ద్వారా సమస్త ప్రాణికోటీ ఏకం కావడానికి ఈ భువిని మహా శక్తిక్షేత్రంలా మార్చుడానికి మరియు ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ మానవజాతిని, సకల జీవజాతిని మేల్కొనడానికి పత్రీజీ ధ్యాన మహా యాగం చైతన్య రథయాత్రను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ధ్యానర్వహకులు పుల్లకండం వెంకటేశ్వర్లు , ధ్యాన సెంటర్ నిర్వాహకులు శ్రీలక్ష్మి మేడం, రాజర్షి రాజశేఖర్ , ఉదయలక్ష్మి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం ప్రజల గుండె చప్పుడు

# పృథ్వి ఆర్మీ ఆర్గనైజేషన్



**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచలం ఏజెన్సీలో అనేక రకాల బహుముఖ సేవలు అందిస్తున్న పృథ్వి ఆర్మీ ఆర్గనైజేషన్ గురించి కెరటం న్యూస్ ప్రత్యేక కథనం అందిస్తుంది. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో అనునిత్యం రక్తహీనతతో బాధ పడుతున్న ఎంతోమంది రోగులకు మేము న్నామంటూ అప్పన్న హస్తం అందిస్తుంది పృథ్వి ఆర్మీ రక్తదానాల తోపాటు నిరుపేద కుటుంబాలకి ఆర్థిక సహాయంతో పాటు కరోనా వరదల కష్టకాలంలో పేదలకు నిత్యవసర వస్తువులు అందించి మానవత్వం చాటు కుంటుంది వివరాలకు వెళ్తే దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామానికి చెందిన బుల్లి వెంకట్ రాజు సుజాతల కుమారుడైన బుల్లి పృథ్వీరాజ్ తన స్నేహితులతో కలిసి పృథ్వి ఆర్మీ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశారు ఏర్పాటు చేసిన కాలం నుండి అవకాశం వచ్చిన మేరకు పేదలకు ఏదో ఒక రూపాన సహాయపడుతున్నారు మొదట నుండి వామపక్ష భావాలు కలిగిన కుటుంబం నుంచి వచ్చిన పృథ్వి తన చిన్నతనం నుండే సేవా గుణాన్ని అలవర్చుకున్నారు తన తాత గారైన బుల్లి నాగేశ్వరరావు వామపక్ష భావాలతో దుమ్ముగూడెం మండలంలో అనేక పోరాటాలు నిర్వహించి పేద దళిత గిరిజన ప్రజలకు అండగా నిలిచారు తన తాత బాటలోనే తన తండ్రి అయినా బుల్లి వెంకటరాజు కూడా తను పనిచేస్తున్న విద్యుత్తు రంగంలో అనేక రకాల పోరాటం గురించి విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పనిచేస్తున్నారు ప్రస్తుతం ఆయన టీఎస్ యుఈఈ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు పోరాటాలు సేవా కార్యక్రమాలు వారసత్వం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన పృథ్వి తనతో పాటు తన స్నేహితులను కూడా ఈ సేవా రంగంలో దింపడంలో విజయ సాధించాడని చెప్పాలి పృథ్వి ఆర్మీ ఆర్గనైజేషన్ అనే ఒక స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా ఏరియా హాస్పిటల్ కేంద్రంగా అనేక మందికి అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేయడంతో పాటు వారికి పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలు కల్పించేందుకు కృషిచేశారు తను సేవ చేయటంతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలకు కూడా చేయూతని అందిస్తున్నారు ప్రత్యేకించి కరోనా కాలంలో ఐసోలేషన్ కేంద్రం నిర్వహించిన బండారు చంద్రరావు చారిటబుల్ ట్రస్ట్ కి ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర వస్తువులు అందించారు అంతేకాక రావులపల్లి కరోనా సేవ కేంద్రం కూడా ఆర్థిక సహాయం అందించారు వీటితోపాటు దుమ్ము గూడెంలో మారుమూల గిరిజన గ్రామాలలో కరోనా కాలంలో పనులు లేక పస్తులున్న గిరిజన ప్రజలకి నిత్యవసర వస్తువులు పోషక ఆహారాలు అందించారు పట్టణంలోని యాచకులకు అన్నదానాలు చేశారు ఇలా చెప్పుకుంటూ పోతే పృథ్వి ఆర్గనైజేషన్‌లో చేసిన సేవ కార్యక్రమాలు అనేకం ఉన్నాయని చెప్పాలి తను సేవ చేస్తూ ఇతరులకు స్ఫూర్తిని చ్చేందుకు ఇతరులు కూడా సేవా రంగం వైపు మళ్లించేందుకు పృథ్వి ఆర్మీ ఆర్గనైజేషన్ విస్తృత ప్రచారాలు నిర్వహించారు తన స్నేహితుల అందరి ద్విచక్ర వాహనాల పైన పృథ్వి ఆర్మీ పేరుతో స్టిక్కర్లను అంటించి తమ ఫోన్ నెంబర్లతో అందుబాటులో ఉండేలాగా కృషి చేశారు ప్రత్యేకమైన రోజుల్లో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో రక్త కొరతను నివారిం చేందుకు కృషి చేశారు నిస్వార్థంగా ఏజెన్సీ ప్రజలకు సేవ గుణంతో సర్వీస్ చేస్తున్న బుల్లి పృథ్వీరాజ్ వంటి యువకులను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పట్టణ ప్రముఖులు అభిప్రాయ పడుతున్నారు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పృథ్వి ఆర్మీ ఆర్గనైజేషన్ మరింత సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని వివిధ రాజకీయ పార్టీలు కోరుతున్నాయి ఈరోజు పృథ్వి రాజ్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పృథ్వి ఆర్మీ సిద్ధమైంది

# పేదల పక్షపాతి సిపిఐ

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్

**చర్ల, కెరటం న్యూస్**

సిపిఐ ఎప్పటికి పేదల పక్షాన పోరాటాలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. కుదునూర్ గ్రామం నుండీ గతంలో కాంగ్రెస్ పార్టీ లో ఉన్న కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ వీడి 20 కుటుంబాలు సిపిఐ లో రావులపల్లి రాంప్రసాద్ సమక్షంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా రావులపల్లి రాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా పార్టీ ఆదుకోవడంలో ముందు అంజలో ఉంటుందని తెలిపారు. కుదునూరుకు చెందిన కుంజ వీరస్వామి కుంజ నాగమ్మ మాజీ సర్పంచ్ ఇరకం లక్ష్మీకాంతం మాజీ సర్పంచ్ తాటి రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వీడి సిపిఐ పార్టీలో 50 మంది చేరడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుదునూరు ప్రాంతంలో పోడు భూముల కోసం భూ పోరాటాలు చేసి పేదల పోడు భూములకు పట్టాలు ఇప్పిచ్చిన ఘనత సిపిఐ పార్టీ కీ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డ గర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూపా పోతయ్య, సహాయ కార్యదర్శి కొంగురు రాము, కోటి ముత్యాలరావు, కారం సమ్మయ్య, లక్ష్మీనారాయణ, తాటి పసయ్య, తాటి బాలకృష్ణ, కాకా కోటేశ్వరరావు, పర్షిక శంకర్, కుంజ గంగరాజు, ఇరమయ్య, అర్జున్, భద్రమ్మ, ఈశ్వరమ్మ, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు..



## పేద రైతు కుటుంబానికి

# 'జేడీ ఫౌండేషన్' చేయూత




**భద్రాచలం కెరటం న్యూస్**

వ్యవసాయనికి సాయం, రైతన్న కి చేయుతే లక్ష్యంగా పనిచేస్తున్న జేడీ ఫౌండేషన్ మరోసారి నిరుపేద రైతు కుటుంబాన్ని ఆదుకున్నారు, ఈ మేరకు భద్రాచలం శివారు, గోదావరి ముంపు ప్రాంతం పురుషోత్తపట్నం గ్రామంలో కోటేశ్వరమ్మ, వెంకటయ్య దంపతులు కౌలు రైతులు, తమకు ఉన్న కొద్ది పాటి పొలంలో కూరగాయలు పండించి రోడ్డు మీద విక్రయిస్తున్నారు, వీరికి పొలం పనులకు నీటి డ్రమ్ములు ,కూరగాయలు అమ్మే ప్రదేశం లో ఎండ, వాన ల నుండి రక్షణ కోసం టార్పాలిన్ కవర్, లు అవసరం ఉంది అని జేడీ ఫౌండేషన్ సంప్రదించగా, ఆ రైతు కుటుంబానికి బాసట గా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి నీటి కోసం 2 డ్రమ్ములు, టార్పాలిన్ కవర్, దుప్పట్లు తదితర వస్తువులు అందించినట్లు జేడీ ఫౌండేషన్ భద్రాచలం కన్వీనర్ మురళి మోహన్ కుమార్ తెలిపారు, అడిగిన వెంటనే తమకు సాయం అందించినందుకు జేడీ. ఫౌండేషన్ చైర్మన్ శ్రీ జేడీ లక్ష్మీనారాయణ గారికి, జేడీ ఫౌండేషన్ సభ్యుల కు కోటేశ్వరమ్మ దంపతులు కృతజ్ఞతలు తెలియంయజేసారు, ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి, వేమూరి పవన్ కుమార్, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా పాల్గొన్నారు.

## రాములోరి సన్నిధిలో

# టిఎన్జీవోస్ నేత రాజేందర్



**భద్రాచలం కెరటం న్యూస్**

టిఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ కుటుంబ సమేతంగా భద్రాద్రి రామున్ని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. తదనంతరం దర్శనం, ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేంద్ర మాట్లాడుతూ భద్రాద్రి రాముడు దర్శనం పరమ పవిత్రమని ఇక్కడి ప్రజలు ఎంతో పుణ్యం చేసుకున్నారని అందునా ఆలయంలో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగస్తులు ఎంతో ధన్యులని ఆయన కొనియాడారు, తదనంతరం ఆలయ ఈవో కలిసి రామాలయ వివిధ సమస్యల గురించి ప్రస్తావించడం జరిగింది. దానికి ఆయన మాట్లాడుతూ భూములు అన్యాక్రాంతం అవ్వటం పట్ల త్వరలో ఆలయ కమిటీ వారు హైదరాబాద్ కి వచ్చినట్లయితే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా మరియు భద్రాచలం అధ్యక్షులు అమరనేని రామారావు మరియు డేక్కా నరసింహారావు మాట్లాడుతూ ఉద్యోగస్తులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజలకు ఇతౌదికంగా సహాయ సహకారాలు అందించడంలో భద్రాద్రి జిల్లా టీఎన్జీవో ఉద్యోగస్తులు ముందు ఉంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బందికి రాష్ట్ర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ రాష్ట్ర, జిల్లా, యూనిట్ కార్యవర్గ సభ్యులతో పాటు ఆలయ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు ఆలయ సిబ్బంది మరియు అన్ని ప్రభుత్వ శాఖ యూనిట్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులుపాల్గొనారు.